క్లుప్తంగా

వరి పంట పరిశీలన



ఎండిపోతున్న వరిపంటను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

గార: మండలంలోని శివారు ప్రాంతాలైన వత్సవలసలో ఎండుతున్న వరి పొలాలను రాష్ట్ర అగ్రిమిషన్ సభ్యుడు, ఎంపీపీ గొండు రఘురామ్, జేడీఏ కె.త్రినాథస్వామి శనివారం పరిశీలించారు. ఇటీవల వర్షాభావ పరిస్థితులు ఏర్పడటం, వంశధార కాలువకు శివారు ప్రాంతం కావడంతో సాగునీరు అందలేదు. దీంతో పంట చివరి దశలో ఎండిపోతున్న పరిస్థితి ఏర్పడింది. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని జేడీఏ తెలిపారు. పరిశీలనలో జిల్లా వనరుల విభాగం అధికారి వై.సూర్యకుమారి, ఏవో డి.పద్మావతి, కొర్ని, వత్సవలస సర్పంచ్‌లు పీస గోపి, తెలుకోటి అప్పారావు ఉన్నారు.

విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ప్రారంభం



హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని గురుగుబిల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.17.50 లక్షల వ్యయంతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు గ్రామాల్లోనే వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రతీ 2,500 మంది జనాభాకు వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. చిన్న, చిన్న జబ్బులకు కూడా గ్రామాల్లోనే అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు వీలుంటుందన్నారు. రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు సీతంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు బొంతు సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ బాడిత రాంబాబు పాల్గొన్నారు.

వెంకన్నకు తులసిమాల అలంకరణ



తులసిమాల అలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: మొండేటివీధిలోని వేంకటేశ్వరస్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అలంకరణ జరిగాయి. ఆలయ అర్చకులు పట్నాల రామకృష్ణ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అష్టోత్తరశతనామాలచే భక్తుల గోత్రనామాలతో పూజలు జరిగాయి. స్వామివారికి తులసి దళాలతో అలంకరణ చేశారు. సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణలు జరిగాయి.

మంత్రి ధర్మాన పరామర్శ



రామ్మూర్తి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి ధర్మాన

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బలగ ప్రాంతానికి చెందిన రెడ్డి రామ్మూర్తి ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబ సభ్యుడైన రెడ్డి చిరంజీవులను మంత్రి ధర్మాన ప్రసాదరావు శనివారం పరామర్శించారు. రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే ఇదే ప్రాంతానికి చెందిన వంజరాపు కిషోర్ కూడా ఇటీవల చనిపోవడంతో అతని కుటుంబ సభ్యులను కూడా మంత్రి పరామర్శించి సంతాపం తెలియజేశారు. మంత్రి వెంట డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, పార్టీ నాయకుడు సాధు వైకుంఠరావు తదితరులున్నారు.

మానసిక వృద్ధికి అయోడిన్ అవసరం



ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ మీనాక్షి

అరసవల్లి: అయోడిన్ ఉప్పు వాడకంతో పిల్లల్లో మెదడు అభివృద్ధి చెందుతుందని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షి అన్నారు. అయోడిన్ వారోత్సవాల సందర్భంగా శనివారం ఉదయం జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు వాడకపోవడంతో హైపర్ థైరాయిడ్, హైపో థైరాయిడ్ వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో క్షయనివారణాధికారి డాక్టర్ అనూరాధ, డిఐవో ఈశ్వరీదేవి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మందులను అందజేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు



రణస్థలం: కొండములగాంలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



జి.సిగడాం: జగన్నాథవలసలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



ఎచ్చెర్ల: లావేరు మండలం పెద్దలింగాలవలసలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

• ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని కొండములగాం గ్రామ సచివాలయంలో శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ బి.శాంతి శ్రీ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, మండల మహిళ అధ్యక్షురాలు గురాన మానస, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, గొర్లె అప్పలనాయుడు, రెడ్డి వాసు, కలిశెట్టి కన్నంనాయుడు, సింక గౌరి సూర్య, అధికారులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: లావేరు మండలం పెద్దలింగాలవలస గ్రామంలో శనివారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ వ్యక్తికి మెరుగైన వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, బొంతు సూర్యనారాయణ, ఎంపీడీఓ సురేష్‌కుమార్, ఎంఈఓ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: జగనన్న సురక్ష కిట్‌ను అందజేస్తున్న శ్రీనివాసరావు



ఎచ్చెర్ల: ఆరోగ్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ చిరంజీవి

జి.సిగడాం: మండలంలోని జగన్నాథవలస గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్‌ఎంపీపీ మీసాల రాంబాబు, స్థానిక సర్పంచ్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అందరి ఆరోగ్య రక్ష

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఆరోగ్యమే మహాభాగ్యమన్న నానుడి పూర్వం నుంచి ఉన్నదేనని.. ఆ దిశగానే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అందరికీ ఆరోగ్య రక్షగా మారిందన్నారు. నగరంలో పీఎన్ కాలనీలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. డాక్టర్లు చేస్తున్న సేవలను పర్యవేక్షించారు. రోగులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల వద్దకే వైద్యం, ప్రజల సంరక్షణ కోసం ఉచిత వైద్య పరీక్షలు, వైద్యం, మందులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం దేశంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరావు, కనపల తేజ, గుంట జ్యోతి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

రాయిపాడులో..

శ్రీకాకుళం రూరల్: ప్రజల ఆరోగ్య పెన్నిధి జగనన్న సురక్షని వైఎస్సార్‌సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు అన్నారు. రాయిపాడులో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రుప్ప దివ్య, సర్పంచ్‌లు గేదెల శంగల్వరావు, గంగు నరేంద్రకుమార్, తహసీల్దార్ ఎస్.వెంకట్రావు, ఈవోపీఆర్డీ రమేష్, పంచాయతీ కార్యదర్శి తిరుమలదేవి పాల్గొన్నారు.

ధర్మవరంలో..

ఎచ్చెర్ల: మండలంలోని ధర్మవరం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ మొదలవలస చిరంజీవి పరిశీలించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి వైద్యసేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, వైస్ ఎంపీపీ బెండు రామారావు, బగ్గు రాజారావు, అల్లు కన్నబాబు, రుప్ప రమణమ్మ, గొలివి రామకృష్ణ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్ట్రీట్ ఫుడ్ ఏర్పాటుకు స్థలం ఎంపిక

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): విజయవాడ, విశాఖ పట్టణాల్లో ఏర్పాటు చేసిన స్ట్రీట్‌ఫుడ్ ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ విషయాన్ని గమనించిన శ్రీకాకుళం కార్పొరేషన్ కమిషనర్ చల్ల ఓబులేసు ఇక్కడ కూడా స్ట్రీట్‌ఫుడ్ ఏర్పాటు చేయాలని భావించారు. దీంతో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి శ్రీకాకుళంలోని పలు ప్రాంతాల్లో శనివారం సర్వే నిర్వహించారు. నగరంలోని 80 అడుగుల రోడ్డు, ఆర్ట్స్‌కాలేజీ రోడ్డు, కిమ్స్ రోడ్డులను పరిశీలించారు. వీటిలో అన్ని సౌకర్యాలున్న ఆర్ట్స్ కాలేజీ రోడ్డుని ఎంపిక చేశారు. ఈ ప్రాంతంలో స్ట్రీడ్‌ఫుడ్ పెట్టడం వల్ల ఆర్టీసీ కాంప్లెక్స్, రిమ్స్ ఆస్పత్రి, మెడికల్ కాలేజీ, ప్రైవేటు ఆస్పత్రులకు వచ్చే వారికి ఎంతో ఉపయోకరంగా ఉంటుందని కమిషనర్ ఓబులేసు తెలిపారు. స్ట్రీట్‌ఫుడ్ రోజూ రాత్రి తొమ్మిది గంటల నుంచి ఉదయం వరకు అందుబాటులో ఉంటుందన్నారు. రాత్రి సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు ఇబ్బంది లేకుండా పోలీస్ రక్షణ ఉంటుందన్నారు. సర్వే ప్రక్రియలో మున్సిపల్ ఇంజినీర్ పి.సుగుణాకరరావు, టీపీవో ఉమామహేశ్వరరావు, చల్ల శ్రీను, డీఈ రమణమూర్తి, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



స్ట్రీట్‌ఫుడ్ కోసం సర్వే చేస్తున్న అధికారులు

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

రణస్థలం: మండలంలోని ఆరు అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా స్త్రీ–శిశు సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శాంతి శ్రీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని గరికిపాలెం, రణస్థలం–1, భావరాజుపాలెం, పైడిభీమవరంలో మూడు సెంటర్లతో పాటు కమ్మసిగడాం పంచాయతీలోని లోచర్లపాలెంలో నిర్మాణ దశలో ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలించారు. రికార్డులు పరిశీలించి రోజు వారీ హాజరుపై అడిగి తెలుసుకున్నారు. అలాగే చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అందించే పౌష్టికాహారం పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడి రోజు పెడుతున్న భోజనం, ప్రాథమిక విద్యపై ఆరా తీశారు. నిత్యం ఇదే రీతిన అంగన్‌వాడీ కేంద్రాలు నడవాలని ఆదేశించారు. లోచర్లపాలెం అంగన్‌వాడీ భవనం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పక్కాగా ఉండాలని, శరవేగంగా పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రణస్థలం పీఓ సీహెచ్ ఝూన్సీరాం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.



పైడిభీమవరం-3 అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో మాట్లాడుతున్న పీడీ శాంతిశ్రీ

హక్కుల సాధనతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

శ్రీకాకుళం అర్బన్: బాలల హక్కుల సాధన ద్వారానే మానవ హక్కుల సాధన సాధ్యమవుతుందని న్యాయవాది, బాలల హక్కుల వేదిక అధ్యక్షుడు గురుగుబెల్లి నరసింహమూర్తి అన్నారు. స్థానిక నెహ్రూ యువ కేంద్రంలో శనివారం పారా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన హ్యూమన్ రైట్స్ క్లబ్ పూర్వ విద్యార్థుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మానవ హక్కుల సాధన ద్వారానే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యపడుతుందని అన్నారు. విద్యార్థి స్థాయి నుంచే హక్కులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పాఠశాల, కళాశాలలో మానవ హక్కుల క్లబ్స్ ఏర్పాటు చేసి హక్కుల పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది, బాలల హక్కుల వేదిక కార్యదర్శి రౌతు జ్యోతి కుమారి, పారా రాష్ట్ర సోషల్ వర్కర్ టి.రమేష్, సీజ్ సంస్థ డైరెక్టర్ పి.రఘుపతి నాయుడు, పారా జిల్లా కో ఆర్డినేటర్ ఎల్.సంపతి కుమారి, జిల్లా టీమ్ మెంబర్ ఎస్.కల్యాణి వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.



బాలల హక్కుల సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహమూర్తి

గ్రంథాలయాలతో విజ్ఞానం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రతీ నెల మూడో శనివారం నిర్వహించే చిల్డ్రన్ క్లబ్‌ను ధర్మవరం గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, పత్రికలకు గురించి విద్యార్థులకు గ్రంథాలయ అధికారి మలిపెద్ది చంద్రశేఖర్‌రావు వివరించారు. కథలు పుస్తకాలు, వార్తా పత్రికలు చదవటం విద్యార్థులు అలవాటుగా చేసుకోవాలని సూచించారు. వేమన, సుమతీ శతకం పద్యాలు విద్యార్థులు చదివి నీతిని గ్రహించాలని వివరించారు.

సుడిదోమ సోకిన పంటల పరిశీలన

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని శిలగాం సింగువలస, నైరా గ్రామాల్లో సుడిదోమ సోకిన వరి పొలాలను అగ్రికల్చర్ డీడీ త్రినాథస్వామి, ఏవో సూర్యకుమారి ఆధ్వర్యంలో డీఆర్సీ బృందం శనివారం పరిశీలించింది. ఈ సందర్భంగా సుడి దోమ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం మండల అగ్రికల్చర్ అధికారి ఉషాకుమారి, స్థానిక సర్పంచ్ అరవల రామ్‌ప్రతాప్, కంచు వసంత, వీపీఏ లోకేష్, పల్లవి పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



ఫరీదుపేటలో గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

• ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ స్వరాజ్యం సాకారంతోపాటు, మౌలిక వసతులు మెరుగుపడ్డాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఫరీదుపేటలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్డులు, డ్రైనేజీలు ఇలా అనేక నిర్మాణాలు గ్రామాల్లో చేపట్టినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రారంభంతో గ్రామాల్లో నూతన అధ్యయనం ప్రారంభమైందన్నారు. ఇంటికే వెళ్లి ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామన్నారు. కులం, మతం, వర్గం, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి, ఎస్.ఎం.పురం పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పార్టీ అధ్యక్షుడు మండల ముద్దాడ శంకర్, పంచాయతీరాజ్ డీఈ సీతంనాయుడు, జేఈ సూర్యాచంద్ర, పార్టీ నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, బెండు రామారావు, బొడ్డేపల్లి సుధాకర్, కొత్తకోట సూర్యారావు, స్థానిక సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, స్థానిక నాయకులు మొదలవలస కృష్ణ, సతీష్, సత్తారు గోపి, సీపాన వెంకటరావు, పైడి వాసు పాల్గొన్నారు.

బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయం

• వైఎస్సార్‌సీపీ నాయకుడు రామ్‌మనోహర్‌నాయుడు

గార: బలహీనవర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. వత్సవలస పంచాయతీ పేర్లవానిపేట, మొగదాలపాడు తదితర గ్రామాల్లో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడంతో పాటు లబ్ధిదారులకు బ్రోచర్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. అర్హతే ప్రామాణికంగా..ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో గ్రామస్థాయిలోనే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. మత్స్యకారులకు వేట నిషేధభృతి పెంచడంతో పాటు వారికి బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తెలుకోటి అప్పారావు, పార్టీ మండల కన్వీనర్ పీస గోపి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, జేసీఎస్ అధ్యక్షుడు కొయ్యాన నాగభూషణం, నాయకులు అందవరపు బాలకృష్ణ, అరవల రామకృష్ణ, యాళ్ల నారాయణ మూర్తి, గుజ్జల అప్పలరాజు పాల్గొన్నారు.



మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

ఉచితంగా హిందీ శిక్షణ

శ్రీకాకుళం కల్చరల్: హిందీ మంచ్ సంస్థ ఆధ్వర్యంలో హిందీ నేర్చుకోవాలనుకునే ఔత్సాహికుల కోసం ఉచిత స్పోకెన్ హిందీ తరగతులను ప్రారంభిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు దొంతం పార్వతీశం, రొంపివలస రామారావు, శిక్షకుడు వజ్రాల భగత్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 9గంటలనుంచి 10 గంటలవరకు తరగతులు జరుగుతాయని తెలిపారు. జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న కొత్తఏపీహెచ్‌బీ కాలనీలో విశ్రాంత ఉద్యోగుల, ఉపాధ్యాయుల సంక్షేమసంఘం కార్యాలయంలో జరుగుతాయని తెలిపారు. నిరుద్యోగులు, వ్యాపారస్తులు, గృహిణులు, విద్యార్థులు, ఔత్సాహికులు ఎవరైనా హాజరు కావచ్చని తెలిపారు. ఇతర వివరాల కోసం 9291327150, 9848869446 చరవాణి నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని సూచించారు.

22న హిందీ మంచ్ సమావేశం

ఈ నెల 22న హిందీ మంచ్ జిల్లా శాఖ సమావేశం జరుగనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు పార్వతీశం, రామారావులు తెలిపారు. సమావేశం జెడ్పీ ఎదురుగా ఉన్న ఏపిహెచ్‌బి కాలనీలోని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో జరుగుతుందన్నారు.

● దుర్గాదేవికి ప్రత్యేక పూజలు



ఎచ్చెర్ల: లావేరు మండలంలోని నేతేరులో పూజలందుకుంటున్న దుర్గాదేవి అమ్మవారు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఆలయాల్లో దుర్గాదేవి అమ్మవారికి శనివారం అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. విశేష, కుంకుమ పూజలు చేశారు. మండపాల్లో భవానీ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చనలు చేశారు. పలుచోట్ల అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

- సాక్షి నెట్‌వర్క్



రణస్థలం: కోటపాలెంలోని భద్రమహంకాళీ అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



శ్రీకాకుళం కల్చరల్: బాకర్‌సాహెబ్‌పేటలో బాలత్రిపుర సుందరిగా దుర్గామహాలక్ష్మి



శ్రీకాకుళం రూరల్: బైరివానిపేటలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

నగర కార్పొరేషన్ ఇంజినీర్‌గా సుగుణాకర్

శ్రీకాకుళం: శ్రీకాకుళం కార్పొరేషన్ ఇంజినీర్ (ఎంఈ)గా పబ్లిక్ హెల్త్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పొగిరి సుగుణాకర్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగంలో ఈఈగా ఉన్న సుగుణాకర్ మున్సిపాల్ ఇంజినీర్‌గా కూడా పనిచేయాలంటూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సుగుణాకర్ 2005–10 సంవత్సరంలో శ్రీకాకుళం మున్సిపల్ డీఈగా పని చేశారు.

పట్టుబడిన జూదరులు

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 మంది జూదరులు పట్టుబడినట్లు ఎస్సై బలివాడ గణేష్ శనివారం తెలిపారు. కొత్తపేట వెనుక ఖాజీపేట రోడ్డు సమీపంలో పేకాట ఆడుతున్న సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి దాడి చేశామన్నారు. 11 మందిని అదుపులోకి తీసుకొని..వారి వద్ద నుంచి రూ. 13,190 నగదు, పది మొబైల్ ఫోన్లు, ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

వైభవంగా నవదుర్గ ఆరాధన

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక మంగువారితోటలోని షోడశ గణపతుల శాలాహార సహిత సంపత్ వినాయక దేవాలయంలో దేవి శరన్నవరాత్రిలను పురస్కరించుకుని నవదుర్గ ఆరాధన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది చిన్నారులను అలంకరించి పూజలు చేశారు. అర్చకులు ఆరవెల్లి మేహన కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో సంప్రదయంగా అలంకరించి పూజలు చేపట్టారు. అలాగే బలగ నాగావళి తీరంలోని బాలత్రిపుర కాలభైరవస్వామిదేవాలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించారు.



నవదుర్గమాతగా చిన్నారులు